ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

## OFFICIAL REPORT

**శుక్రవారము, డిసెంబర్ 11, 2009**

**13 వ శా. స. III సమావేశము, వాల్యూం -- VI నంబరు -- 5**

**శక సంవత్సరము – 1931, అగ్రహాయణ – 20**

**FRIDAY, THE 11th DECEMBER, 2009**

13 L.A. III SESSION, VOL-- VI No. - 5

20 - Agrahayan, 1931 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీమతి బి. నర్సమ్మ<br>శ్రీమతి ఎ. బెనడిక్టా స్వామి<br>శ్రీ ఎమ్.వి.ఎస్. బాపిరాజు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎల్. తిరుమలరావు |

-------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

**( 13వ శాసనసభ : )**
**(3వ సమావేశము : 5వరోజు)**

**శుక్రవారము, డిసెంబరు 11, 2009**

సభ ఉ. గం. **9.00** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక


**1.** సభా కార్యక్రమము

i. వాయిదా తీర్మానముల గురించి

ii.వందమంది శాసన సభ్యులు చేసిన రాజీనామాల నేపథ్యంలో సభ జరపడం గురించి

**2.** సభాకార్యక్రమము

వందమంది శాసన సభ్యులు చేసిన రాజీనామాల నేపథ్యంలో సభ జరపడం గురించి (కొనసాగింపు)

**3.** నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వ్రాతపూర్వ సమాధానములు(అనుబంధము)

**4.** సభా సమక్షంలో ఉంచిన పత్రములు

**5.** **సభా సమక్షములో పెట్టిన పత్రము**


**&&&&&&&&&**

సభ ఉ. గం. 9.00 లకు ప్రారంభమైనది
( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

సభా కార్యక్రమము

i. వాయిదా తీర్మానముల గురించి

MR. SPEAKER: First, let me read out the notices given for Adjournment Motions.

There are four notices given for various Adjournment Motions. They are;

1) An Adjournment Motion given notice of by Sri B. Satyananda Rao garu and others regarding "Basic amenities provided in the hostels and the reimbursement of Scholarships for BC Students."

(At this juncture, "SamaKhya Andhra" slogans were being heard from the lobbies adjoining the Chamber)

MR. SPEAKER: (Addressing the Legislature Officials) Please tell them not to raise slogans.

2) An Adjournment Motion given notice of by Sri G. Mallesh garu and others regarding "The need to discuss the Mining Policy and Illegal Mining in Obulapuram,"

3) An Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu and others regarding "The need to adopt a resolution for the formation of Telangana State." and

4) An Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy Garu and others regarding " The need to cancel the decision to fix water meters for Irrigation in Khammam, Nalgonda, Krishna, Guntur and Prakasam Districts."

All the above notices have been disallowed.

SRI AKBARUDDIN OWAISI(Chandrayanagutta): Sir, I would like to speak.

MR. SPEAKER: Yes Akbaruddin.

సభా కార్యక్రమము

ii. పందమంది శాసన సభ్యులు చేసిన రాజీనామాల నేపథ్యంలో సభ జరపడం గురించి

SRI AKBARUDDIN OWAISI: Sir, so many of our colleagues have resigned. We would like to know as to why they have resigned. According to information, over one hundred Members have submitted their resignations Sir, now constitutional crisis is looming on us. There is every need to discuss it. So, let us take up that issue first and discuss as to why this is happening. Let constitutional experts be consulted on this. We have to know as to where we are standing now.

( సభ్యులు జై సమైక్యాంధ్ర, జై సమైక్యాంధ్ర అని నినాదాలు చేయసాగారు )

MR.SPEAKER:- Please take your seats.

శ్రీ జి. కిషన్‌రెడ్డి (అంబర్‌పేట): - అధ్యక్షా, రాజకీయాలలో గతంలో ఎన్నడూ లేనంత దుర్భర పరిస్థితి ఈ రోజు ఏర్పడింది. తెలంగాణాకు సంబంధించిన తీర్మానంపై ఆమోదించవలసిన అవసరం ఎంతైనా వుంది. తెలంగాణా ప్రజల మనోభావాలను గుర్తించవలసిన అవసరం వున్నది. కేంద్ర ప్రభుత్వం ఆదేశించినట్లుగా శాసన సభా సభ్యులం అయిన మనమంతా దానిని ఆమోదించవలసిన అవసరం వుంది.

MR.SPEAKER:-That is no the issue here. చాలా మంది శాసన సభ్యులు రాజీనామా చేశారు. నేను హౌస్ నడపాలా లేదా అనే దాని గురించి చెప్పమని అడుగుతున్నాను. ఇప్పటి వరకు నాకు 102 రాజీనామా లేఖలు వచ్చాయి. నిన్నటి వరకు 100 రాజీనామా లేఖలు, ఈ రోజు రెండు లేఖలూ వచ్చాయి. సభ్యులు రాజీనామాలను నియమ నిబంధనల ప్రకారం ఇచ్చారా, వాలంటరీగా, జెన్యూయిన్‌గా ఇచ్చారా లేక ఒత్తిడులకు లోనై ఇచ్చారా అన్నది పూర్తిగా పరిశీలించవలసిన అవసరం నాకు వున్నది. నేను వాటిని పూర్తిగా పరిశీలించే వరకు వారు సభ్యులుగానే కొనసాగుతారు. నేను ఫ్లోర్ లీడర్లందరినీ కోరేది ఏమిటంటే, 102 మంది సభ్యులు రాజీనామాలు ఇచ్చిన తర్వాత హౌస్‌ను ఏ విధంగా నడుపుకోవాలనే అంశంపై చర్చించమని. ఎందుకంటే సభ్యులు ఇచ్చిన రాజీనామా లేఖలను పరిశీలించాలంటే ప్రతి ఒక్క సభ్యుడిని పిలిపించి మాట్లాడి వారి ఒపీనియన్‌ను తీసుకో వలసి వుంటుంది. I request the floor leaders to give their opinion on this. ఇంత పెద్ద సమస్య మనకు యిదివరకు ఎప్పుడూ రాలేదు. ఇంత మంది సభ్యులు రాజీనామాలు చేస్తే, మనం సభను ఏ విధంగా కొనసాగించాలో మీ అభిప్రాయాలను తెలుప వలసిందిగా కోరుతున్నాను.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు(తుంగతుర్తి):- అధ్యక్షా, ఇప్పటి వరకు 102 మంది శాసన సభ్యులు రాజీనామాలు చేయడమన్నది చాలా బాధాకరమైన విషయం. అసలు ఒక్క మాటలో చెప్పాలంటే తెలంగాణా ప్రాంతానికి ముఖ్యంగా ప్రత్యేక రాష్ట్రం అవసరమని, దానిని యిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించినట్లుగా ప్రకటన చూశాం.

మిస్టర్ స్పీకర్:- అది కాదండీ, మనం హౌస్‌ను ఏ విధంగా నడుపుకోవాలనే విషయాన్ని గురించి మీరు చెప్పండి.

**ఉ.9.10**

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు, కేంద్ర ప్రభుత్వం కలసి నిర్ణయం తీసుకున్న తరువాత ఏ పార్టీ అయితే నిర్ణయం తీసుకొందో ఆ పార్టీ వాళ్లే ఈ విధంగా రెచ్చగొట్టే వాతావరణం కరెక్టు కాదు. మీ సభ్యులతో మీరు మాట్లాడుకోకుండా నిర్ణయం చేయడం ఎందుకు? నిర్ణయం చేసిన తరువాత, ఇవాళ అభాసుపాలుచేసినట్లుగా ఒక నిర్ణయాన్ని, నీరుకార్చటం ఎందుకు? తెలంగాణా ప్రాంతంలో అనేక సంవత్సరాలుగా ఎదురు చూస్తునటువంటి నిర్ణయం వచ్చింది. దేశ వ్యాప్తంగా హర్షం వెలిబుచ్చుతున్నారు. దానికి ఈ విధంగా చేయడం అన్నది కరెక్టు కాదు. మీ నిర్ణయానికి కట్టుబడి వుండాలి.

మిస్టర్ స్పీకర్: మనం హౌస్ నడుపుకుందామా వద్దా అంతవరకే కన్‌ఫైండ్ కాండీ, ప్లీజ్.

శ్రీ మోత్కుపల్లి నర్సింహులు: అధ్యక్షా, ఖచ్చితంగా సభ నడవాలి.

శ్రీ కె. చిరంజీవి(తిరుపతి): అధ్యక్షా, ఈ పరిణామాలు ఊహించనవి, ఎందుకంటే తీర్మానం పెడితే మేము ఆమోదిస్తాము, మా మద్దతు ఇస్తాము అన్నది ప్రతి ఒక్కరు చెప్పారు. అయితే ప్రాసెస్ మాత్రం ఎక్కడ మెంటల్ ప్రెపరేషన్ లేకుండా ఇతర ప్రాంతాల వాళ్ల అభిప్రాయాలు, మిగతా వాళ్ల మనోభావాలు తెలుసుకునే విధంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదు. అందరి అభిప్రాయలు సేకరించి తద్వారా ఒక నిర్ణయానికి వస్తే దీనికంటూ ఒక ప్రాసెస్ వుంటుంది. ఆ ప్రాసెస్‌కు కావలసిన సమయం తీసుకోకపోవడం మూలన ఉత్పన్నమైనటువంటి విషయం ఇది. దాని పర్యవసానమే ఈ యొక్క రాజీనామాల పర్వం . మనం సభలో 10వ వంతు సభ్యులుంటే సభ జరుపుకొనే సౌలభ్యం వుంది. కాబట్టి, మనం సభని జరుపుకోవడం మూలంగా ఎవరికైతే డౌట్సు ఉన్నాయో, ఎవరైతే ఈ రోజు రాజీనామాల విషయంలో అసహనానికి లోను అవుతున్నారో, ఇతర ప్రాంతాల ప్రజలు అన్‌రెస్టుకి లోనౌతున్నారో వీళ్ల అందరికి సమాధానం చెప్పే అవకాశం మనకు వుంటుంది. సభ నిర్వహించాలని నా అభిప్రాయం .

మిస్టర్ స్పీకర్: సభ నడుపుకొనేది ఫస్టు సమస్య. నడుపుకుంటే మన ఎజండా ప్రకారం పోవలసివస్తుంది.

శ్రీ ఈటల రాజేందర్(హుజూరాబాద్): అధ్యక్షా, సభ సజావుగా జరగాలన్నది మా పార్టీ పక్షాన కోరుతున్నాను. రెండోది బాధకరమైన అంశం ఏమంటే ఇవాళ అన్నీ రాజకీయ పార్టీలు కూడా ఏ ఒక్క పార్టీ దీంట్లో మినాహాయింపు కాదు. అన్నీ పార్టీలు కూడా స్వయంగా వాళ్ల వాళ్ల పార్టీలలో అన్నీ రకాల చర్చలు జరిగిన తరువాతనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. మ్యానిఫెస్టోలలో పెట్టికోవడం జరిగింది.

మిస్టర్ స్పీకర్: రాజేందర్‌గారు సభ నడుపుకుందామా వద్దా అన్న దానికి కన్‌ఫైండ్ కాండి. Let us not go into details.

శ్రీ ఈటల రాజేందర్: అధ్యక్షా, మొన్న గౌరవ ముఖ్యమంత్రిగారు, గతంలో ఏ నిర్ణయాలు అయితే తీసుకున్నామో అవి మా పార్టీ పరంగా చర్చించి తీసుకున్న నిర్ణయాలు, వాటినిని ఆమోదిస్తామని చెప్పడం జరిగింది. ఏకాభిప్రాయం వచ్చిందని చెప్పి మళ్లీ ఏదో జరిగిపోయినట్లుగా ఆంధోళన చెందాల్సిన అవసరం లేదు. డిఫనెట్‌గా రేపు తీర్మానం వచ్చినప్పుడు వాళ్ల, వాళ్ల అభిప్రాయలు చెప్పుకొనే హక్కు సభకు వుంటుంది. దయచేసి ఇలాంటి పరిస్థితి ఉత్పన్నం కావడం మంచి పద్ధతి కాదు. ఇంకా ఒక ప్రాంత ప్రజలయొక్క

మనోభావాలు కూడా గాయపడే ఆస్కారం వుంటుంది. కాబట్టి  అన్ని రాజకీయ పార్టీల వాళ్లు కూడా రాజీనామాలు చేయడం మంచిది కాదు.  కాబట్టి సభను సజావుగాజరిగేటట్లు చూడాలని చెప్పి కోరుతున్నాను.

MR. SPEAKER:  Now, Akbaruddin Owaisi.

SRI AKBARUDDIN OWAISI: Sir, I would like to draw your attention to Rule-186, located on Page-74 of our Rules of Procedure and Conduct of Business.

186 (3) says " If a Member hands over the letter of resignation to the Speaker personally and inform him that the resigna tion is voluntary and genuine and the Speaker has no information or knowledge to the contrary, the Speaker may accept the resignation immediately."

In the same rule, the first para reads " A Member who desires to resign his seat in the House shall intimate in writing under his hand addressed to the Speaker, his intention to resign his seat in the House in the following form and shall not give any reason for his resignation."  The respective format has given thereunder.

Therefore Sir, there are two things here. Firstly, the Member should give his/her resignation personally and secondly he/she should give the same under his/her writing.  So, your Kindself can consult Constitutional Experts on this. You can also call for a Floor Leaders Meeting to decide upon this matter  because, the people in this State would like to know as to whether this Government is still running this State or not.  They would also like to know as to whether this Government still enjoys the majority of the House or has fallen into a minority. The people of the State would like to know these things.

MR. SPEAKER:  Akbar, resignations have been handed over to me.
నాకు రిజిగ్‌నేషన్సు ఇచ్చారు, ఇచ్చిన దాంట్లో మూడు పార్టీల వాళ్లు వున్నారు. 58 మంది కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన వాళ్లు వున్నారు, 31 మంది తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వాళ్లు వున్నారు.  13 మంది ప్రజారాజ్యం పార్టీకి సంబంధించిన వాళ్లు వున్నారు. నేను యాక్సెప్టు చేస్తేనే మీరు అడిగే మెజారిటి, మైనారిటి ప్రాబ్లమ్ వస్తుంది. కొందరు ఫ్యాక్సు ద్వారా పంపించారు, కొందరు నేరుగా ఇచ్చారు.  కాబట్టి వాళ్ల అభిప్రాయం ప్రతి ఒక్కరు తెలపాలి.  100 మంది  ఒకరిపైన ఒకరు వచ్చి ఇవ్వడం జరిగింది. నేను ఎవ్వరితో కూడా పర్సనల్‌గా డిస్‌కస్ చేయలేదు. వాళ్లు వాలంటరీగా ఇచ్చారా,  జన్యుయన్‌గా ఇచ్చారా అనేది డిస్‌కస్ చేసే సమయం కూడా లేదు.  వారు ఒకరిపైన ఒకరు ఇచ్చారు. కాబట్టి మనోభావాలకు, ఒత్తుడులకు లొంగి ఇచ్చారా లేక వాలంటరీగా ఇచ్చారా అని తెలుసుకోవలసిన బాధ్యత నాపైన వున్నది. కాబట్టి వాళ్లను  ఒక్కొకరిని పిలిపించి  నేను మాట్లాడడం జరుగుతుంది.  దాని తరువాతనే నేను తుది నిర్ణయం ఆ రాజీనామా పట్ల తీసుకోవడం జరుగుతుంది. రూల్సు బుక్ ప్రకారమే, నాకు ఇచ్చినా కూడా యాక్సెప్టు చేసేది వుండదు.   ఎందుకంటే హౌస్‌లో ఉద్వేగంతోఇచ్చినా కూడా రిజక్టు చేయడం జరిగింది, ముందర ప్రెసిడెన్సు ఉన్నాయి.  అందుకని ప్రతియొక్క సభ్యుడిని కూడా నేను పిల్చి మాట్లాడేంతవరకు వారు మెంబర్సుగానే వుంటారు.

శ్రీ జి. మల్లేష్ (బెల్లంపల్లి):  అధ్యక్షా,  మన ఆంధ్రప్రదేశ్ శాసన సభ చరిత్రలో ఎన్నడు జరగని విధంగా జరిగిన సంఘటన ఇది అని మేము భావిస్తున్నాము.  తమ ద్వారా రాజీనామా చేసినటువంటి గౌరవ తోటి సోదరులైన శాసన సభ్యులకు విజ్ఞప్తి చేసేది ఏమిటంటే వారు శాసన సభకు వచ్చి మన అంగీకృత విధానలపైన మాట్లాడుకోవడం సముచితంగా వుంటుంది తప్ప  వేరే పరిష్కారం లేదు.   ఇవాళ మన ఎజండా మీదకు వచ్చిన అంశం చాలా కాలం నుంచి మాట్లాడుతున్న అంశం . దాని మీద భావోద్రేకాలకు లోను కావలసిన అవసరం లేదు.  అక్కడ ఆంధ్ర ప్రాంతంలో ..................

మిస్టర్ స్పీకర్: అవి అన్ని మాట్లాడుకుందాము, హౌస్ నడుపుకుందామా లేదా అది ఒక్కటి చెప్పండి.

శ్రీ జి. మల్లేష్: అధ్యక్షా, ఒకసారి అపీల్ చేసి వారు రాజీనామాలు ఉపసంహరించుకొని వస్తే మంచిదని సలహా ఇవ్వవలసిన అవసరం వుంది. వారు మన సోదరులు వాళ్లను మనం భిన్నంగా చూడకూడదు.

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, నేను శాసన సభ్యులను తప్పుపట్టడంలేదు. శాసన సభ్యుల మనోభావాలను రాజీనామాల ద్వారా వ్యక్తం చేశారు. దానిని మనం గౌరవించాలి అందులో వేరే ఉద్దేశ్యంలేదు.

(అధికార పక్షం నుంచి అంతరాయం)

ఈ రోజు శాసన సభ్యులను తప్పుపట్టడంలేదు. వాళ్లు మనోభావాలను వ్యక్తం చేసి వుండవచ్చు. వాళ్ల మనస్సులో వున్న భావన వ్యక్తం చేసి రాజీనామా చేసివుండవచ్చు. మీరు దయచేసి అందర్ని పిల్చి మాట్లాడండి, ఎందుకంటే నాకు తెలిసినంతవరకు శాసన సభ్యులు ఎవరు కూడా కావాలని రాజీనామా చేయలేదు. వాళ్లందర్ని కూడా కొంతమంది నాయకులు ఒత్తిడిచేసి రాజీనామా చేయించినట్లు తెలుస్తోంది తప్ప ఎవరు కూడా స్వచ్ఛందంగా రాజీనామా చేసిన వాళ్లు కాదు. అన్ని కంప్యూటర్లో ప్రింటు అయి వచ్చినటువంటివి వున్నాయి, ఒకటే ప్రింటింగ్, టైపు కూడా ఒకటే కాబట్టి శాసన సభ్యులు అందరు కూడా కావాలని రాజీనామా చేయలేదు.

ఉ.9.20

అధ్యక్షా, మీరు పిలిపిస్తే తప్పకుండా ఒప్పుకుంటారు. ఈ శాసనసభ జరగాలి, శాసనసభ్యులను గౌరవించాలి. కాబట్టి శాసనసభ్యులందరిని మీరు పిలిపించి మాట్లాడాలని నేను కోరుతున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి(మిర్యాలగూడ): అధ్యక్షా, ఇప్పుడు రాజీనామా చేసిన సభ్యులు గాని, చేయని సభ్యులుగాని, అందరం కూడా పార్టీల ద్వారా పార్టీ గుర్తు ద్వారానే ఎన్నికై ఇక్కడికి వచ్చాం. అంతకు ముందు సమావేశములో ఎవరి అభిప్రాయాలు వాళ్లు చెప్పారు. ఇప్పుడు ఆలూ లేదు చూలూ లేదు అల్లుడి పేరు సోమలింగం అని చెప్పినట్లుంది. బాధాకరమైన విషయమేమిటంటే తీర్మానం తీసుకొని వస్తానన్న పార్టీలో మూడు ప్రాంతాల వారీగా విడిపోయి, బలపరుస్తామన్న పార్టీల వారు మూడు ప్రాంతాల వారీగా విడిపోయ్యారు. ఇది న్యాయమా? ప్రజలు గమనిస్తున్నారు.

మిస్టర్ స్పీకర్: మనం ఇప్పుడు హౌస్ నడుపుకుందమా వద్దా, అది చెప్పండి.

శ్రీ జూలకంటి రంగారెడ్డి: అధ్యక్షా, హౌస్ నడపాలని మేము అప్పీల్ చేస్తున్నాము. మీరు దయచేసి అవసరమైతే ఈ పార్టీలకు సంబంధించినటువంటి నాయకుల ద్వారా వారికి విప్‌లతో తెలియజేయండి. అందరిని హౌస్‌లోకి రప్పించండి ఈ హౌస్ నడవాలి. ఇప్పుడు ఏమి ఆందోళన పడవలిసిన అవసరం లేదు. ఆ ప్రక్రియ, ఆ పరిణామాలు, ఆ విధానం అంతా ఎట్లా వుంటుందో తెలియదు. కనుక ఇప్పుడు హౌస్ నడవాలి.

డా. ఎన్. జయప్రకాశ్ నారాయణ్(కూకట్‌పల్లి): అధ్యక్షా, ఈవేళ ఈ రాష్ట్రంలో జరుగుతున్నది రాజకీయ పార్టీలకు, ఎన్నికైనా సభ్యుల మధ్య పోరాటం. మనం నిర్మొహమాటంగా మాట్లాడుకుందాం. నాయకత్వం నశించిపోయింది. ప్రజలకు సంబంధం లేకుండా పార్టీలు, వ్యక్తులతో సంబంధం లేకుండా

నాయకులు పూర్తిగా అబద్దాలు ప్రజలకు చెప్పారు. ఈవేళ విషయం బయట పడేసరికి కకావికాలమైపోయాయి పార్టీలు. మనం నిర్మొహమాటంగా మాట్లాడుకుందాం.

MR. SPEAKER: Please come to the issue. Give your opinion as to how to run the House now.

డా. ఎన్. జయప్రకాశ్ నారాయణ్ః అధ్యక్షా, నేను ఎందుకు చెబుతున్నానంటే దీనిని మనం విస్మరించకూడదు.

MR. SPEAKER: Jaya Prakesh Narayana Garu, when the subject comes for discussion, you can discuss. Now, please confine to the issue – whether the House has to run or not.

డా. ఎన్. జయప్రకాశ్ నారాయణ్ః అధ్యక్షా, మీ ప్రశ్నకే వస్తాను, రాజ్యాంగంలో రాజకీయ పార్టీల గురించి కేవలం రెండు చోట్ల మాత్రమే ప్రస్తావన వుంది. Representation of People's Act లో 29(A ) పార్టీ రాజ్యాంగానికి కట్టుబడుతుందని ప్రమాణం చేయాలని వుంది. రెండవది Anti Defection Act – 10th Schedule లో రాజ్యాంగంలో రాజకీయ పార్టీలు ఏ రకమైన పాత్ర పోషించాలి అని వుంది. ఈ రోజు రాజకీయ పార్టీలు సభను శాసిస్తున్నాయి, దేశాన్ని శాసిస్తున్నాయి. ఈ నేపధ్యంలో ఈ రాజీనామాల పరిస్థితి.

MR. SPEAKER: Jaya Prakesh Narayana Garu I am seeking your advice. With so many Members' resignation, whether the House could be run or not? I don't want anything more than that. I am eliciting opinion from all the Floor Leaders.

డా. ఎన్. జయప్రకాశ్ నారాయణ్ః అధ్యక్షా, కాబట్టి ఈవేళ రాజీనామాలు చేసిన వారు 93 మంది అంటున్నారు, రాజీనామాలు చేసిన వారు 100 మంది అంటున్నారు, రాజీనామాలు చేసిన వారు 115 మంది అంటున్నారు. సంఖ్య నాకు తెలియదు.

మిస్టర్ స్పీకర్ః అధికారికంగా నాకు 102 మంది సభ్యుల రాజీనామాలు వచ్చాయి.

డా. ఎన్. జయప్రకాశ్ నారాయణ్ః అధ్యక్షా, సెంచరీ దాటింది. తెలుగు దేశం పార్టీ సభ్యుల రాజీనామాలు ఇన్ని, కాంగ్రెస్ పార్టీ సభ్యుల రాజీనామాలు ఇన్ని, ప్రజా రాజ్యం పార్టీ సభ్యుల రాజీనామాలు ఇన్ని అని అన్ని టీవీ ఛానెల్స్ వారు స్క్రోలింగ్ వేస్తున్నారు. ఈ నేపధ్యంలో నేను మనవి చేసేదేమిటంటే......

శ్రీ ఈట ల రాజేందర్ః అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్, ఒక మాట మాట్లాడుతాను.

డా. ఎన్. జయప్రకాశ్ నారాయణ్ః రాజేందర్ గారు ఒక నిమిషం నేను పూర్తి చేస్తాను. ఈ సభకు సర్వాధికారం వున్నది. పార్టీలకు కాదు అధికారం వున్నది. కాబట్టి ఏ నిర్ణయం తీసుకోవాలన్నా సభ ద్వారానే జరగాలి. కాబట్టి దయచేసి మీరు ఫ్లోర్‌లీడర్స్‌తో మీటింగ్ పెట్టండి. నిజంగా నా దృష్టిలో ఫ్లోర్‌లీడర్స్ నాయకత్వాన్ని కోల్పోయారు. అయినా తప్పదు మీకు ఒక మార్గం కావాలి. వారి ద్వారా శాసనసభ్యులకు. . . . ..

డా. నాగం జనార్ధన్ రెడ్డి(నాగర్‌కర్నూలు)ః అధ్యక్షా, ఏమి మాట్లాడుతున్నారు?

శ్రీ ఈటల రాజేందర్ః అధ్యక్షా, ఏమి మాట్లాడుతున్నారు?

డా. ఎన్. జయప్రకాశ్ నారాయణ్ః అధ్యక్షా, దయచేసి రాజీనామా చేసిన వారిని ఉపసంహరించుకోమని కోరండి. సభలో వారి మాట వినిపించమనండి, ఓటు వేసే హక్కు, అధికారం వారికి వుంది. ప్రజల ఆకాంక్షలను పరిరక్షించాలంటే మార్గం సభ. తొందరపడి వారి రాజీనామాలను మీరు ఆమోదించకండి. సోదరులు అక్బరుద్దీన్ ఓవైసి గారు చెప్పారు వారు నిజాయితీగా చేసినా, మనసులో వుండి చేసినా కూడా ఒక ఉద్వేగభరిత వాతావరణంలో చేశారు. కాబట్టి వారి రాజీనామాలను ఆమోదించడం ఒక తీవ్రమైన సంక్షోభంగా అవుతుంది. చాలా నిధానంగా ఆలోచించవల్సిన అవసరం వుంది.

శ్రీ ధర్మాన ప్రసాదరావు(రెవిన్యూశాఖమంత్రి)ః అధ్యక్షా, నేడు మన ముందు వున్నది ఈ రోజు సభను జరుపుదామా ఏమి చేద్దామనే advice ను మీరు అన్ని పార్టీ నాయకులను అడిగారు.

(కాంగ్రెసు పార్టీకి చెందిన కొంత మంది గౌరవ సభ్యులు శాసనసభ ప్రవేశ ద్వారం ద్వారా సభలోకి ప్రవేశించి తమ స్థానాల వద్దకు వెళ్లుతూ జై సమ్యైకాంధ్ర అంటూ నినాదాలు చేశారు.)

MR. SPEAKER: Please don’t raise any Slogans in the House. I request all of you to take your seats. Please take your seats.

(కాంగ్రెసు పార్టీకి చెందిన కొంత మంది గౌరవ సభ్యులు శాసనసభ ప్రవేశ ద్వారం ద్వారా సభలోకి ప్రవేశించి తమ స్థానాల వద్దకు వెళ్లుతూ జై సమ్యైకాంధ్ర అంటూ నినాదాలు చేశారు.)

MR. SPEAKER: No slogans in the House. I request to take your seats. I request to take your seats.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః అధ్యక్షా, రాష్ట్ర చరిత్రలో శాసనసభ ఏర్పాటు అయిన తర్వాత ఏనాడు ఇంత పెద్ద ఎత్తున ఒక సంఘటన మీద 102 మంది శాసన సభ్యులు రాజీనామాలు చేసిన పరిస్థితి లేదు. బయట ఇంత పెద్ద ఎత్తున ఆందోళనలు చేసిన పరిస్థితి ఇంతకు ముందు మనం ఎప్పుడు చూసింది లేదు.

(కాంగ్రెసు పార్టీకి చెందిన కొంత మంది గౌరవ సభ్యులు శాసనసభ ప్రవేశ ద్వారం ద్వారా సభలోకి ప్రవేశించి తమ స్థానాల వద్దకు వెళ్లుతూ జై సమ్యైకాంధ్ర అంటూ నినాదాలు చేశారు.)

MR. SPEAKER: The House is adjourned for 15 minutes.

(The House  adjourned at 09.26 AM)

(The House re-assembled with the
Honble Speaker in the Chair)

.....

## సభా కార్యక్రమము

## పందమంది శాసన సభ్యులు చేసిన రాజీనామాల నేపథ్యంలో సభ జరపడం గురించి(కొనసాగింపు)

MR. SPEAKER: Thank you for the concerned.

I think I should inform you that some more resignations have reached me and now the total number of resignations is 119. As per suggestions given by some of you, I thought that I should obtain legal opinion in the matter. I will call legal expert and secure his opinion and I will let you know to take an appropriate decision.

డా. కె. రోశయ్య(ముఖ్యమంత్రి): అధ్యక్షా, శాసనసభలో రాజీనామాల పరంపర, బయట తెలంగాణా ప్రాంతంలోని ప్రజల ఆందోళన తీవ్రంగా ఉండటం, నిన్నటి రోజున తెలంగాణా బంద్ అంటే, ప్రభుత్వ నిరోధక చర్యలపై, శాంతిని కాపాడే చర్యలే కాకుండా అన్ని పార్టీల నేతలు కూడా వారికి తోచిన రీతిలో సహకారం ఇవ్వడం వల్ల సమస్య సర్దుబాటు అయింది. అయితే, తలవని తలంపుగా కేంద్రంలో ప్రధానమంత్రి మరియు మిగిలిన మంత్రులు పార్టీతో మరియు కేంద్రంతో కూడా చర్చించి ఒక పరిష్కార మార్గాన్ని వారికి తోచిన రకంగా ప్రకటన చేశారు. వారు నా మాటా విన్నారు, రాష్ట్రం విడిపోవాలని కోరుతున్న వారి మాటలు కూడా విన్నారు. వారు ఇంకెవరెవరితో మాట్లాడారో నాకు తెలియదు. వారు ఒక భావనకు వచ్చి ఒక ప్రకటన చేశారు. వారు చెప్పిన దానిని నేను ఎక్జాక్ట్ వర్డింగ్‌లో నేను చెప్పలేను.

ప్రత్యేక తెలంగాణా కోసం ప్రాసెస్ కమెన్స్ అయింది. శాసనసభలో తీర్మానాన్ని ప్రతిపాదిస్తారనే అర్థం వచ్చేట్లుగా కేంద్ర మంత్రి చిదంబరంగారు ప్రకటన చేయడం జరిగింది. దానిపై అనూహ్యమైన రీతిలో... వారు నాతో మాట్లాడినప్పుడు ఇది ఎక్కడికి దారి తీస్తుందో ఆలోచించమని వారికి నేను చెప్పాను. అవి నా అప్రెహెన్షన్స్ మాత్రమే. ఏది ఏమైనా కూడా అనూహ్యమైన రీతిలో పరిస్థితులు బయటకు రావడం జరిగింది.

ఇప్పుడు అందుతున్న వార్తల ప్రకారంగా ఆంధ్రా ప్రాంతంలో ఉన్నటువంటి యూనివర్సిటీల్లోని విద్యార్థులు స్వచ్ఛందంగా కాలేజీలు బహిష్కరించి, చదువులకు దూరంగా ఆందోళనలు చేస్తున్నారని అంటున్నారు. రకరకాలైన ఆందోళనలు ఈ రోజు పత్రికలలో కూడా వచ్చాయి. ఆంధ్ర యూనివర్సిటీలో పోలీసులు చొరబడి విద్యార్థులను శాంతింపచేయడానికి కఠినంగా ప్రవర్తిస్తున్నారని అంటున్నారు. ఇలాంటి సంఘటనే ఇదివరకు ఉస్మానియా యూనివర్సిటీలో కూడా జరిగింది. దానిపై పలువురం బాధ పడ్డాం, ఖండించాం. సంయమనం పాటించమని పోలీసులకు చెప్పడం జరిగింది. ఇప్పుడు ఆంధ్ర యూనివర్సిటీలో అవన్నీ జరుగుతున్నాయని చెపుతున్నారు. నేను వెరిఫై చేసుకోకుండా పవిత్రమైన శాసనసభ వేదిక నుండి

ఇవన్నీ మాట్లాడటం సముచితం కాదు.  ఇక్కడ ఉండి  అటువంటి సంఘటనలు చెపితే, ఇక్కడున్న వాతావరణాన్ని కలుషితం చేసినట్లవుతుంది తప్ప మరొక విధానం కాదని నేను అనుకుంటున్నాను.

మనం ప్రశాంతంగా ఉండి సమస్య సముచిత పరిష్కారం కోసం ప్రయత్నం చేయాలని నేను సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.  ఈ అంశం ఒక్క రూలింగ్ పార్టీదే  అని, వారికి సంబంధం లేదని ఇతర పార్టీల సభ్యులు భావించడానికి వీలు లేదు.  ప్రజల కోరిక మేరకు అధికారంలోకి ఒక పార్టీ అధికారంలోకి వస్తుంది.  మిగిలిన పార్టీలు అధికారంలోకి రాలేకపోవచ్చు.  మరొకరు మరొక సందర్భంలో అధికారంలోకి  వచ్చే సందర్భాలు వుంటాయి.  కనుక అందరూ ఇది సమిష్టి బాధ్యతగా గుర్తించి ప్రజలకు సంయమనం పాటించాలని విజ్ఞప్తి చేయాలి.  సభ ప్రారంభమయిన రోజు నుండి కూడా ఈ అంశం రక రకాలయిన మలుపులు తిరుగుతోంది.  ప్రశాంతత నెలకొల్పడానికి కావలసిన అన్ని ప్రయత్నాలు ఎప్పటికప్పుడు  చేస్తున్నాం.  ఇందాకటి నుండి మనం ఇక్కడ కూర్చొని వున్నాం.

టెక్నికల్‌గా మనకు కావలసిన కోరం మించే ఇక్కడ ఉంది.  కాని,  రాజీనామాలు ఇచ్చిన కొందరు సభ్యులను, వారి రాజీనామాల ఆమోద ప్రకటన అధికారపూర్వకంగా  జరగనంత వరకూ వారిని మనం సభలోకి ఎందుకు వస్తున్నారని అడగటం గాని, వారిని నిరోధించడానికి గాని ఆస్కారం లేదని నేను అనుకుంటున్నాను.  కనుకనే కొంతమంది సభ్యులు సభలోకి వచ్చి నినాదాలు చేయడం, కార్యక్రమాలను ఆటంక పరచడం చేస్తున్నారు.  వారు ఆ విధంగా  చేయడం వల్ల  సభ యొక్క వాతావరణం ఉద్రిక్త పరిస్థితిలోకి వెళుతోంది.  దీన్ని నిరోధించడానికి తమరు కూడా ఆలోచించండి.  గౌరవ పెద్దలందరూ కూడా ఆలోచించండి.  శాసనసభ సమావేశాలు కొనసాగించగలుగుతామా  లేదా అనే ఆలోచన చేయమని కోరుతున్నాను.  నేనయితే రాష్ట్రంలో అన్ని ప్రాంతాల ప్రజలకు కూడా ప్రశాంతతను నెలకొల్పడానికి ప్రయత్నం చేయమని కోరుతున్నాను.  హింసాకాండకు తావు లేకుండా, ప్రభుత్వ మరియు ప్రైవేట్  ఆస్తుల విధ్వంసానికి పాల్పడకుండా, ప్రజా జీవనం ప్రశాంతంగా కొనసాగడానికి కావలసిన వాతావరణం సృష్టించమని సభలో ఉన్న సభ్యులను, బయట ఉన్న వారినందరినీ కూడా కోరుతున్నాను.  ఈ సందర్భంలో స్పీకరుగా తమకు కూడా కత్తి మీద సాము లాంటిది.  ఇందాక తమరు చెప్పిన రాజీనామాల గురించి విన్నాను.  సభ్యులు సమర్పించిన రాజీనామాల విషయంలో ఏజీ గారి సలహాలు తీసుకొని, ప్రొసీడ్ కావలసిన రీతిలో నిబంధనలకు అనుగుణంగా మాట్లాడతామని తమరు చెప్పారు.  తమరికి అటువంటి ఇబ్బంది వుంది.  మాకు ఈ రకమైన వాతావరణం ఉంది.  కనుక సభలో మనం కూడా ఉద్రిక్తతలకు పోకుండా దయచేసి ప్రశాంతంగా ఆలోచించి ఇష్యూ జోలికి వెళ్లకుండా, ప్రస్తుత పరిస్థితి సర్దుబాటు చేయడం ఎలా అని ఆలోచించాలి.  సర్దుబాటు అయిన తర్వాత ప్రభుత్వం  ముందడుగు వేయడానికి సభ్యులందరూ సలహాలు చెప్పవచ్చు.  సభ్యులందరినీ కూడా విశ్వాసంలోకి తీసుకొనే ఒక మంచి వాతావరణాన్ని నెలకొల్పడానికి ప్రయత్నం చేస్తున్నాం.

MR. SPEAKER: Question No.  ...

(At that juncture Sri Akbaruddain Owaisi attempted to speak)

MR. SPEAKER: Do you say anything?

SRI AKBARUDDIN OWAISI: Yes Sir, on the same subject.

(At that moment one Group of MLAs belonging to various Political Parties entered into the House raising slogans like 'Jai Telangana', and simultaneously another Group of MLAs also entered the House with the slogans like 'Jai Samaikya Andhra' & Jai Vishala Andhra)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

MR. SPEAKER: All the questions are deemed to have been answered(అనుబంధము)

.
MR. SPEKAER: All the papers are laid on the Table of the House.

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

A copy of the Letter No. 1/1391)/2009/L-1 dated 20.08.2009 from the Secretary-General, Lok Sabha together with a copy in each of the following, as required under Rule 363 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly:

- i) The Constitution (One hundred and Ninth Amendment) Bill 2009 as introduced in Rajya Sabha,
- ii) Debates of the Lok Sabha,
- iii) Debates of the Rajya Sabha , and
- iv) The Constitution (One hundred and Ninth Amendment) Bill 2009 as introduced by the Houses of Parliament)

MR. SPEAKER: All the papers are deemed to have been placed on the Table of the House.

## సభా సమక్షములో పెట్టిన పత్రము

A copy of the 9$^{th}$ Pay Revision Commission Report.

MR. SPEAKER: The House is adjourned to meet at 09.00 AM on Monday, the 14$^{th}$ December, 2009.

(The House adjourned at 10.31 AM to meet again at 09.00 AM on Monday, the 14$^{th}$ December, 2009.)